www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
మంగళవారం
15 ఏప్రిల్ 2025


## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003




# ఆ భూ ధార్

## భూ భారతి ప్రారంభోత్సవంలో సీఎం



- మనిషికి ఆధార్ భూమికి భూధార్!
- ధరణితో ఎన్నో సమస్యలు
- అందుకే భూభారతి తెచ్చాం

కలంజ్యోతి, హైదరాబాద్:

ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తాం. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని సీఎం అన్నారు.'జల్.. జంగిల్.. జమీన్'నినాదంతో కుమురంభీమ్ పోరాడితే.. భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో సీఎం మాట్లాడారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని గుర్తు చేశారు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం

మిగతా 2లో



## సామాజిక సమానత్వరూపశిల్పి అంబేద్కర్

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

3లో



# తెలంగాణ అంబేద్కర్ పెట్టిన భిక్ష

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కలంజ్యోతి, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో మనమందరం నిలబడి ఉన్నామంటే అది కేవలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భిక్ష అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఖైరతాబాద్‌లోని బడా గణేశ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ప్రాంతం జనాభా తక్కువగా ఉన్నా ఆ ప్రాంత ప్రజల కోరిక న్యాయబద్ధమైతే చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు ఆ రాష్ట్ర అసెంబ్లీతో పని లేకుండా పార్లమెంట్ లో బిల్లు పాస్ అయితే రాష్ట్రం ఏర్పాటు చేయొచ్చని ఆయన ఆర్టికల్ 3లో పొందు పరిచారని గుర్తు చేశారు. అంబేద్కర్ పొందుపరిచిన ఆ క్లాజు లేకుండా ఏ నాటికి కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అయ్యేది కాదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమైన కొద్దికాలానికే దేశంలోనే నంబర్ వన్ గా నిలబడ్డామని తెలిపారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకున్నామని.. ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ను అతిథిగా పిలిచి ఆ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయంటే అందుకు కారణం బీపీ మండల్ అని, ఆయన మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ మన కార్యక్రమంలో అతిథిగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**కలంజ్యోతి, గీసుకొండ** : బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓద్యారపు శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయన చూపిన బాటలో పనయనించాలన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, దాని ద్వారానే అన్ని వర్గాలకు ఫలితాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎండీ అలీ, కనకచారి, సీహెచ్ రాజయ్య, రమేష్, రాజ్ కుమార్, ఎండీ రఫీ, దయాకర్, శివ, రత్నాకర్, లత, ఓంకార్, కమలాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నేతల నివాళి**

ఎలుకుర్తి హవేలీ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఐలోని తిరుపతి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, గ్రామ అధ్యక్షులు నల్ల సురేష్ బాబు, కారోబార్ శంకర్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.







# ఆ భూధార్

### భూ భారతి ప్రారంభోత్సవంలో సీఎం



మొదటిపేజీ తరువాయి

పేదలకు పంచిందని చెప్పారు.'కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసింది. కానీ, గత పాలకులు ఉన్నపళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి'ధరణి' తీసుకొచ్చారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైంది. అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నాం. రెవెన్యూ సిబ్బందిని గత సీఎం ఎన్నో రకాలుగా అవమానించారు. రెవెన్యూ సిబ్బంది అంటే.. ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారు. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. గ్రామాల్లో రైతుల సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించార'అని అన్నారు.

**తెలంగాణలో 'భూభారతి'పోర్టల్ ప్రారంభం**

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామన్నారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నామన్నారు. రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి నేను పూర్తి వ్యతిరేకమన్నారు. వారిని ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని తెలిపారు. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదని రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తాం. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దాం'అని సీఎం అన్నారు.





## అంబేద్కర్ దార్శనికతతోనే తెలంగాణ

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**కలంజ్యోతి, ఇల్లంతకుంట** : అంబేద్కర్ దార్శనికత, ముందు చూపుతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రాహానికి పుల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని అన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరపడం మన కర్తవ్యం అని అన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకోవాలని సూచించారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబా సాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్నదని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అమలు పరుస్తున్న ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని ఆయన తెలిపారు. దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. గురుకులాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించింది అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యను అందించిందని గుర్తుకు చేశారు. అనంతరం ఇల్లంతకుంట మండలంలో శుభకార్యక్రమంలో పాల్గొని అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరమార్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి పర్శరాములు, పట్నం అశ్విని శ్రీనివాస్, సావనపల్లి వనజ అనిల్, మీసరగండ్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, కొట్టె వెంకన్న, చదువల సతీష్, అంతగిరి భాస్కర్, దొంతుల శంకర్, బాబు సింగ్, పట్నం మహేందర్, సతీష్, కదురు శేఖర్, దయ్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వ రూపశిల్పి అంబేద్కర్

## బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**కలం జ్యోతి, నిర్మల్ :**
సామాజిక సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనియాడారు. భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అధికారులు, నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా శాసనసభ్యులు ఏలేటి మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్ర లో మరిచిపోలేని మహానాయకులని, అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయాలన్న తపనతో ఆయన సాగించిన ఉద్యమం భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తోందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికే మార్గదర్శకమైన భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించారని, ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ముందు వరుసలో నిలుస్తారని తెలిపారు. రాజ్యాంగం మనుగడలో ఉన్నంత కాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిలో నిలుస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం నేటికీ ఇంత పటిష్టంగా ఉందంటే దానికి కారణం అంబేద్కర్ కృషియేనని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు కూడా అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం రూపొందించడంలో బీ.ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఆనాడు దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో వారి హక్కులు పొందుపరచారని వెల్లడించారు. పేద కుటుంబంలో జన్మించి, ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మేధావిగా అంబేద్కర్ వెలుగొందారని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకు అనుక్షణం పోరాడారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, లత, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఏలేటి



అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్ లో నిర్వహించిన విషు మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్ , సుంకరి సాయి, సాదం అరవింద్, నరేందర్, నరేష్, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆలోచన ఆదర్శనీయం

**కలంజ్యోతి, భూపాలపల్లి జయశంకర్ :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానం ఆదర్శనీయమని కేయూ రజక విద్యార్థి సంఘం ఇన్ ఛార్జ్ కోరపల్లి రాజేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని చల్లగరిగే గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో మనందరం నడవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రాజు, జులిగాపు రవీందర్, చర్లపల్లి సాంబయ్య, తిరుపతి, గొల్లపల్లి రాజు, అంబేద్కర్ యూనియన్ నాయకులు, అన్ని కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గం

**కలంజ్యోతి, జగిత్యాల :** భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్ రెడ్డి, విజయభాస్కర్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కేంద్రంలోని గీత గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసారం భూమరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నోముల నరసింహారెడ్డి, ముద్దం గంగారెడ్డి, భూస మల్లేశ్, ఏలేటి రాజేశ్వర్, సహా కార్యదర్శులుగా చల్ల సురేందర్, గుర్రాల జలంధర్, మ్యకల మహేష్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ మూడు సంవత్సరాల పాటు పనిచేస్తుందని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. కరీంనగర్ జోనల్ అధ్యక్షులు రాగుల లింగారెడ్డి,కాసిడి లక్ష్మా రెడ్డి,మిట్టపల్లి తిరుపతి రెడ్డి, అశోక్ రావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** ప్రపంచ మేధావి డా.బీ ఆర్ అంబేద్కర్ అని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శివంపేట్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



**సాదుల నగర్ లో..**

నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని సాదుల నగర్ గ్రామంలో సోమవారం ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దేశ ప్రజలకు ఆశా జ్యోతి గా నిలిచారన్నారు. ప్రపంచంలోనే ఉన్నత విద్య వంతుడిగా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడం భారతీయులందరికీ గర్వకారణం అని వారు అన్నారు.



కలంజ్యోతి
మంగళవారం 19.04.2025 General News



## ఎస్సీ వర్గీకరణ అమలు చేయడమే అంబేద్కర్ కు ఘన నివాళి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణ అమలు చేయడమే అంబేద్కర్ కు ఘన నివాళి అని సీఎం రేవంత్ అన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుని విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు నేతలు పాల్గొని బాబాసాహెబ్ సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణతో 3 దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. రైతుకు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేల ఆర్థిక భరోసా సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం ఆ మహనీయుడికి ఘన నివాళి అని ఎక్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.



## యువజ్యోతి ఆధ్వర్యంలో..

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** పాత మగ్దుంపురం యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఉపాధ్యక్షులు నన్నే బోయిన రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, గ్రామ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, యూత్ అధ్యక్షులు గద్దల ప్రశాంత్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అలవాల శ్రీనివాస్, పోలేపల్లి భిక్షపతి, చెరుపల్లి రాజు, సదిరం రాజు, మాదాసి రమేష్, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రజల కోసమే అంబేద్కర్ జీవితం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్







**కలంజ్యోతి, జగిత్యాల:** అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కలెక్టర్ సత్య ప్రసాద్ , ఎస్పీ అశోక్ కుమార్, తాజా మాజీ బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి బోగ శ్రావణి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో మధు సుధన్ తో పాటు దళిత సంఘాల ప్రతినిధులతో పాటు పలువురు జిల్లా అధికారులు, అంబేద్కర్ సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలన్నారు. అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి, దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాల సంక్షే మం కోసం రచించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పి దుర్యేటి రఘు చందర్, కమిషనర్ స్పందన, నాయకులు బండ శంకర్, దుర్గయ్య, రాజేందర్, మోహన్, కొక్కుల గంగాధర్, గాదాసు రాజేందర్, సాంబరి కళావతి, సింగం పద్మ, తదితరులున్నారు.

# అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కలంజ్యోతి, మల్యాల :** అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమర యోధుడు అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మ్యాక లక్ష్మణ్ ముందుగా మండలంలోని పలు గ్రామాల నుంచి యువకులు మల్యాల మండల కేంద్రానికీ చేరుకుని అంగడి బజార్ నుండి అంబేద్కర్ వద్దకు భారీ బైకు ర్యాలీలో ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో, పీహెచ్ డీ, లండన్ యూనివర్సిటీ లో డాక్టరేట్ పట్టాలను పొంది గౌరవాన్ని పొందారన్నారు. న్యాయవాది గా, ఆర్థికవేత్త, అధ్యాపకుడిగా, సామజిక రాజకీయ హక్కులు, రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని పార్టీ నాయకులు, మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ఆదిరెడ్డి, రాంలింగారెడ్డి, శంకర్ గౌడ్, శ్రీను, సంజీవ్, రమేష్, రవి, జలం, శనిగరపు తిరుపతి ,సంత ప్రకాష్‌రెడ్డి, లక్ష్మణచారి, లక్ష్మారెడ్డి, సతీష్ రెడ్డి, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి

మంగళవారం 19.04.2025 General News




# కొండగట్టు ఆదాయం రూ. 1,67,73,800

## చిన్న జయంతికి కురిసిన కనక వర్షం

### గతేడాది కంటే రూ.17.6 లక్షలు అదనం



**కలంజ్యోతి , మల్యాల :** కొండగట్టు ఆలయానికి కనకవర్షం కురిసింది. ఈ నెల 11 నుంచి 13 వరకు మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. జగిత్యాల జిల్లా మాల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు చిన్న జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో ఏకంగా రూ.1.67 కోట్ల ఆదాయాన్ని కొల్లగొట్టింది. ఉత్సవాలలో లడ్డు ప్రసాదాల ద్వారా రూ. 81,74, 600, పులిహోర ప్రసాదాల ద్వారా రూ.15, 42,200, దీక్ష విరాముల ద్వారా రూ.40,17,500, కేశ ఖండన ద్వారా రూ.11, 78000, శీఘ్ర దర్శనం ద్వారా రూ.18,61,500 ల రూపంలో మొత్తం రూ. 1,67,73800 సమకూరినట్టు ఆలయ ఈవో వెల్లడించారు. గత సంవత్సరము కంటే రూ.17,68,265లు అధికంగా ఆదాయం సమాకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు.



## రాజ్యాంగం యువతకు వరం

### ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

**కలంజ్యోతి, నర్సంపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికే ఆదర్శం అని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడిచి, ఉన్నత విద్యను అభ్యసించి యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో శశి, శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

### బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానపర్చిందని బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ బీజేపీ ఎదుట అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడారు. అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆయనను రాజకీయంగా, మానసికంగా తీవ్రంగా దెబ్బతీసి రెండుసార్లు మన దేశంలో లోక్ సభ ఎన్నికలలో ఓడించిన ఘన చరిత్ర కాంగ్రెస్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారన్నారు. పర్యటన కేంద్రంగా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో సిద్ధిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య, ముంజాల నారాయణ, ఊసకోయిల కిషన్, మాచర్ల కుమారస్వామి, పొందేటి భిక్షపతి, దొంగల వేణు, అయిత సాయి తేజ, దొంగల రాణా ప్రతాప్, కంకల సదానందం, మాడుగుల అజిత్, తాళ్లపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.





## సీసీరోడ్డు పనులు ప్రారంభం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో పల్లె సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి రూ.1.30 కోట్ల నిధులను కేటాయించారు. అందులో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, ఉపాధ్యక్షులు గుంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, చక్రాల కార్తీక్, గ్రామ ప్రజలు సింగిరెడ్డి వెంకటరామ్ రెడ్డి, అబ్బు నారాయణరెడ్డి, అబ్బూ శ్రీనివాస్ రెడ్డి, సామ భాగ్యరెడ్డి, నాంపల్లి హరీష్, కనకయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వాణికేతన్ ఉపాధ్యాయుడికి పురస్కారం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని వాణికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయుడు తిరుపతికి పురస్కారం దక్కింది. ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోనసీమ రచయితల సంఘం, శ్రీ శ్రీ కళావేదికలు సంయుక్తంగా నిర్వహించిన కవితా గానంలో అత్యుత్తమ గానం చేసినందుకు ఉగాది పురస్కారం దక్కింది. ప్రాంతాల బేధం లేకుండా అత్యుత్తమ కవిత ప్రదర్శన చేసినందుకు తిరుపతిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేశామని శ్రీ శ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ వెల్లడించారు. ఉగాది పురస్కారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని తిరుపతి తెలిపారు. వానికేతన్ హై స్కూల్ యాజమాన్యం తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, శ్రీనిధి,ఉపాధ్యాయులు అభినందించారు.




## రైతులకు అవగాహన

**కలంజ్యోతి, మల్యాల :** మండలం కేంద్రంలోని రైతు వేదిక రైతు నేస్తం కార్యక్రమం కింద యాసంగి కూరగాయల సాగు, పంట అవషేశాలు కాల్చకుండ భూమిలో కలియడదున్నడం, ఆయిల్ ఫాం సాగు వంటి వివరాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివిధ శాస్త్రవేత్తలు వివరించారు. శిల్పకళా వేదిక, హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ‘భూభారతి’ ప్రారంభోత్సవాన్ని రైతులందరూ వీక్షించారు. కార్యక్రమానికి బత్తిని శ్రీనివాస్, మ్యాక లక్ష్మణ్, దొంగ ఆనందరెడ్డి, ప్రకాష్ రెడ్డి, వెల్మల లక్ష్మరెడ్డి, తుంగతుర్తి రామారావు, ముత్యాల నరసింహరెడ్డి, జలేందర్, వ్యవసాయ అధికారి చంద్రదీపక్ , ఏఈఓ పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడితే అగ్ని ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి నివార ణ గురించి అవగాహనను పెంపొందించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ వారు రూపొందించిన ప్రత్యేక ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ ప్రధాన కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవస రం అన్నారు. చిన్నపాటి అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడమే ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ పోస్టర్‌లో అగ్నిప్ర మాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో ప్రజలు అనుసరించాల్సిన చర్యలు, ఫైర్ సర్వీస్ అంబులెన్స్, సిబ్బంది సమాచారం చక్కగా చూపించారన్నారు. ప్రజలు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ వో కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ రవీందర్, జి.మదు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు వాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బాల్నే మాట్లాడుతూ ఉద్యోగస్తులు తమ విధులు నిర్వర్తిస్తూనే బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడాలన్నారు. అంబేద్కర్ కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాలకు మాత్రమే చెందినవాడు కాదు ఆయన అందరివాడన్నారు. ప్రతి గుడిసెకు ప్రతి దళితుడికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ కల సాకారమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మాజీ జెడ్పీటీసీ పత్తినాయక్, మండల క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణచైతన్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాదాల నివారణకు బాధ్యత తీసుకోవాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికీ అగ్ని ప్రమాదంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యలపై అవగాహన తప్పనిసరన్నారు. గృహ నిర్మాణాలు, స్కూల్, వ్యాపార కాంప్లెక్స్ ల అనుమతుల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలన్నారు. వేసవిలో రైతులు, ప్రజలు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ వో కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ రవీందర్, జీ.మదు, నాయకులు కోలగని సత్యం, శరత్ రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్, ఆరుముల్ల పవన్, రంగు మహేష్, వెంకటేష్, శ్రీరామ్, భిక్షపతి, చిట్ల మనోహర్, ప్రవీణ్ రావు, లవ కుమార్, అధికారులు మల్లేశం, వెంకటేశ్వర్, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీకి ఈవో సత్కారం

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను సోమవారం సత్కరించారు. జయంతిని ఎటువంటి అవంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శ్రీకాంత్ రావు, ఆలయ సిబ్బంది సునీల్, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



Cinema
కలంజ్యోతి
మంగళవారం 19.04.2025



# ఆ ఆలోచన లేదు

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటెం సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉన్నది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు సమాచారం. తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 'తమన్నా.. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారు?' అని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని తెలిపింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు.